# టీ-మీడియా

మెయిన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 38
పేజీలు : 3

సోమవారం
25.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



టీ-మీడియా పత్రిక
న్యూస్ వెబ్‌సైట్ కోసం
స్కాన్ చేయండి.. స్పాట్ న్యూస్
స్పీడ్‌గా తెలుసుకోండి

శనగపాటి మురళీకృష్ణ, ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ-మీడియా (డిజిటల్) కుటుంబం

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook


## జమ్మూకశ్మీర్‌లో...

# వరద బీభత్సం









- కుంగిన భారీ వంతెన
- హిమాచల్‌లో 298 మంది బలి

**టి మీడియా, ఆగస్టు 24,ఢిల్లీ బ్యూరో:**

ఉత్తరాది రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయి. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వరద ఉద్ధృతికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. జమ్మూ- పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై ఉన్న కీలకమైన వంతెన దెబ్బతింది. సమీపంలో ఉన్న సహర్ ఖడ్ నది ఉప్పొంగడంతో ప్రధాన వంతెన కుంగింది. జమ్మూలో గత 24 గంటల్లో 19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. భారీ వర్షాల ధాటికి నదులు, కాలువలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి.

### చిక్కుకున్న 45 మంది విద్యార్థులు

పలు ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి చేరింది. డజన్లకొద్ది వాహనాలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. ఎడతెగని వర్షాలతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్ వసతి గృహంలోకి వరద చేరగా 45 మంది విద్యార్థులు అక్కడ చిక్కుకున్నారు. హాస్టల్ గ్రౌండ్ ఫ్లోర్ వరదనీటితో మునిగిపోయిందని అధికారులు చెప్పారు. %×××వీ% వద్దకు చేరుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఐదు గంటలపాటు శ్రమించి బోట్ల ద్వారా విద్యార్థులందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించారు.వర్షాలు పడతాయని ముందే ఊహించాం. వర్షం ప్రారంభమైన వెంటనే శాస్త్రీయ విభాగంలోని నాలుగు బ్లాక్‌ల గ్రౌండ్ ఫ్లోర్ నుంచి విద్యార్థులను ఇప్పటికే తరలించారు. వర్షాలు ఆగకపోవడంతో మొత్తం ప్రాంతం మునిగిపోయింది. వరదలకు కారణం తెలియదు. స్థానికంగా ఉన్న చెరువు కూడా నిండిపోయింది. విద్యార్థుల బస, ఆహారం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం" అని ఐ ఐ ఐ ??ఎం డైరెక్టర్ డా.జబీర్ అహ్మద్ వెల్లడించారు.అయితే ఈ నెల 27 వరకు వాతావరణశాఖ అంచనా వేసింది. అదే సమయంలో జమ్మూకశ్మీర్?లోని వివిధ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంబంధిత అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆదేశించారు. ఆగస్టు 27 వరకు ఎత్తైన ప్రాంతాలలో మేఘావృతాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశంతో పాటు తీవ్రమైన వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.భారీ వర్షాల కారణంగా అనేక నివాస ప్రాంతాలలో వరదలు సంభవించాయని, నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయని తెలిపారు. కంట్రోల్ రూమ్‌లు చురుగ్గా పనిచేస్తున్నాయని చెప్పారు. సీఎంవో కార్యాలయం అన్ని విభాగాలతో సంప్రదిస్తోందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాలలో నీటి సరఫరా, విద్యుత్ వంటి ముఖ్యమైన సేవలను పునరుద్ధరిస్తున్నామని వెల్లడించారు.

### ఇప్పటి వరకు 298 మంది బలి


మరోవైపు, హిమాచల్ ప్రదేశ్?లో జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 298 మంది ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ఆదివారం తెలిపింది. ఎస్?డీఎంఏ నివేదిక ప్రకారం, 298 మరణాల్లో 152 వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, ఇళ్లు కూలిపోవడం, ఇతర వాతావరణ ప్రభావాల వల్ల సంభవించాయి. అదే సమయంలో 146 మరణాలు రోడ్డు ప్రమాదాల్లో సంభవించాయి.

### వరదల్లో చిక్కుకున్న 500 మంది!

రాజస్థాన్‌లో కొన్ని ప్రాంతాల్లో 24 గంటల వ్యవధిలోనే 50 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైనట్టు వాతావరణ విభాగం అధికారులు తెలిపారు. కుండపోత కారణంగా ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయినట్టు చెప్పారు. తూర్పు రాజస్థాన్‌లోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగి చెరువులను తలిపిస్తున్నాయి. వరద ఉద్ధృతికి పలుచోట్ల రహదారులు, వంతెనలు ధ్వంసమయ్యాయి. బుండి జిల్లాలో డజన్ల కొద్ది ఇళ్లు కులిపోయాయని కలెక్టర్ తెలిపారు. వరదల్లో చిక్కుకున్న 500 మందిని తరలించేందుకు సహాయక బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. సవాయ్ మాధోపూర్, రణథంభోర్‌లోని ప్రాంతాల్లో నడుముల్లోతు నీళ్లు చేరడంతో జనజీవనం స్తంభించింది. మాధోపూర్‌లో కుండపోత కారణంగా భూమి కుంగి అక్కడ వరద నీరు ప్రవహించడంతో ఆ ప్రాంతం చిన్నసైజు జలపాతంలా కనిపిస్తోంది.

# అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ

- ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చడమేలక్ష్యం
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**టి మీడియా, ఆగస్టు 24,ఢిల్లీ బ్యూరో:**

ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయుధంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలులో ఉంటే, వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొన్నారు.హరియాణా, మధ్యప్రదేశ్‌లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిల్లీలోని ఇందిరా భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్?ఐఆర్?) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ మున్ముందు కొనసాగిస్తుందని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.

### కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

ఈ సందర్భంగా, సంస్థాగతంగా కాంగ్రెస్?ను బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్?, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్యానెల్?లోని వ్యక్తులు పార్టీకి విధేయులుగా ఉండేలా, కాంగ్రెస్ సిద్ధాంతం నుంచి చలించకుండా చూసుకోవాలని ఖర్గే సూచించారు. ఎవరు ప్రలోభపెట్టినా, కాంగ్రెస్?కు విధేయులుగా ఉండే వ్యక్తులు పార్టీకి అవసరం అని నొక్కి చెప్పారు. అంతేకాదు, 'జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీని తిరిగి అధికారంలోకి తేలేమని నేను, రాహుల్ గాంధీ గ్రహించాము. అందుకే డీసీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం' అని ఖర్గే తెలిపారు.

### ఓట్ల చోరీని 6నెలల తర్వాత గుర్తించాం'

"కర్ణాటకలోని మహాదేవపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలిసింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్?లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్?ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ఓటు చోరీ చర్చ జరగకుండా బీజేపీ జాగ్రత్తపడింది. ఇకపై ఎస్?ఐఆర్ వంటి స్కీమ్?లతో బీజేపీ మన ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కనుక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దీనిపై చాలా అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ వ్యక్తులు, బీఎల్?ఓలు మన ప్రజల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, వెంటనే వారిని పట్టుకోవాలి. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువత పాల్గొనేలా చేశారు" అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.

### ప్రతిపక్ష నేతలను తొలగించే కుట్ర

"మన దేశంలో ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలు 193 కేసులు పెట్టాయి. కానీ వాటిలో కేవలం రెండు కేసుల్లో మాత్రమే నిందితులు దోషులుగా తేలారు. సీబీఐ చాలా మంది ముఖ్యంత్రులు, మంత్రులను అరెస్ట్ చేసి నెలల తరబడి జైలులో ఉంచింది. కానీ ఇప్పుడు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెబుతోంది. ఒక వేళ కేంద్రం తెచ్చిన బిల్లులు పార్లమెంట్?లో పాస్? అయితే, విపక్ష నేతలను అరెస్టులు అనే ఆయుధంతో బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తుంది" అని ఖర్గే ఆరోపించారు.కేంద్రం తెచ్చిన బిల్లుల ప్రకారం, కనీసం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించదగిన నేరాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయితే, వారు వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే, వారు 31వ రోజున తమ పదవులు కోల్పోతారు.

# కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు

- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**టీ మీడియా, ఆగస్టు24,హైదరాబాద్:**

యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డివ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.యూరియా సరఫరాలో జియో పొలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీహార్‌లో ఓట్ల చోరీని అడ్డుకుంటాం

### అధికార్ యాత్రలో రాహుల్ గాంధీ



**టి మీడియా, ఆగస్టు 24,పూర్ణియా :**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పేరిట బిహార్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వం పేదల ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఎనిమిదో రోజు పూర్ణియా జిల్లా ఆరాలో ఆర్జేడీ ముఖ్యనేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్‌గాంధీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సంఘం సహకారంతో మోదీ ప్రభుత్వం ఓట్ల అక్రమాలకు పాల్పడుతోందని రాహుల్‌గాంధీ ఆరోపించారు.ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బిహార్‌లోని పూర్ణియా జిల్లాలోని అరారియా వీధుల గుండా మోటారు సైకిళ్ నడిపారు. వీరిని చూడటానికి జనం భారీ సంఖ్యలో బారులు తీరారు. ఆగస్టు 17న రాహుల్ గాంధీ ప్రారంభమైన ఓటర్ అధికార్ యాత్ర, 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఈ యాత్ర 16 రోజుల పాటు 20 జిల్లాలకు పైగా కొనసాగి, సెప్టెంబర్ 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగియనుంది.అయితే ఈ యాత్రలో భాగంగా జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా పేదలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో ఓట్ల చోరీని ప్రతిపక్ష ఇండియా కూటమి అడ్డుకొని తీరుతుందని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ రాజ్యాంగ విరుద్ధమన్న రాహుల్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.

# సుధాకర్‌రెడ్డి ని స్మరించుకునేలా చేస్తాము

### జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం

- సేవలను కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి
- చంద్రబాబు నాయుడు నివాళులు



**టి మీడియా, ఆగస్టు 24, హైదరాబాద్ బ్యూరో :**

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి మఖ్దూం భవన్‌కు తరలించారు. నేతలు, అభిమానుల సందర్శనార్థం సాయంత్రం వరకు అక్కడే ఆయన భౌతిక కాయాన్ని ఉంచరు. సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. మఖ్దూం భవన్‌కు వెళ్లి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం చేసిన సేవలను ముఖ్యమంత్రులు గుర్తు చేసుకున్నారు.

**అందరూ స్మరించుకునేలా చేస్తాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత అని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నాయకుడిగా సురవరం ఎదిగారని, పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ఒకరని కొనియాడారు. అధికారం ఉన్నా, లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదని కొనియాడారు. సురవరం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుందని, దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టిందని, సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తామని తెలిపారు.పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం. విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణం. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్ప నేతల్లో సురవరం ఒకరు. అధికారం ఉన్నా లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదు. సురవరం కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం. ఈ ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టింది. సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను కూడా అందరూ స్మరించుకునేలా చేస్తాం."– రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం

**సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుంది**

అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డితో తనకు సుదీర్ఘ రాజకీయ సంబంధాలు ఉన్నాయని అన్నారు. గతంలో కలిసి పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. సురవరం దేశ రాజకీయాల్లోనూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. దిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమంలో, ఇతర అనేక సందర్భాల్లో కలిసి పోరాడినట్లు వివరించారు. తానంటే సుధాకర్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండేదని, ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేనని అన్నారు. ఆయన సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుందని తెలిపారు.

**గాంధీ ఆసుపత్రికి పార్థివదేహం**

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అధికారిక లాంఛనాలు పూర్తి అయిన తర్వాత ఆయన పార్థివ దేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించనున్నారు.



# లేని కారును సృష్టించి నెలకు రూ. 25 వేలు

- అద్దె పేరుతో ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి

**టి మీడియా, ఆగస్టు 24,ఆదోని:**

రెవెన్యూ డివిజన్ పరిధిలోని డీఎల్పీవో కార్యాలయంలో అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసిన వాహనాల విషయంలో జరిగిన అవినీతి తాజాగా వెలుగులోకి వచ్చింది. స.హ చట్టం ద్వారా ముందడుగు వేదిక జిల్లా అధ్యక్షుడు దేశాయి చంద్రన్న ఈ విషయాన్ని బట్టబయలు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలను చంద్రన్న మీడియాకు వివరించారు. ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని డీఎల్పీవో కార్యాలయంలో అద్దె ప్రాతిపదికన రెండు వాహనాలను ఏర్పాటు చేశారు.



### డీఎల్పీవో కార్యాలయంలో రెండు వాహనాలు :

డీఎల్పీవో కార్యాలయ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల నిమిత్తం ఈ వాహనాలను వినియోగించాల్సి ఉంటుంది. ఈ రెండు వాహనాలకు సంబంధించి అద్దె చెల్లింపుల వివరాలను ముందడుగు వేదిక జిల్లా అధ్యక్షుడు దేశాయి చంద్రన్న ఏప్రిల్ 19న స.హ చట్టం ద్వారా సంబంధిత అధికారులను కోరారు. అద్దె ప్రాతిపదికన డీఎల్పీవో కార్యాలయంలో రెండు వాహనాలను వినియోగిస్తున్నట్లు అధికారులు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వాహనాల వివరాలు సైతం ఇచ్చారు.

### కారుకు బదులు ద్విచక్రవాహనం

డీఎల్పీవో కార్యాలయంలో వినియోగిస్తున్న రెండు వాహనాల వివరాలు కావాలని స.హ చట్టం ద్వారా రవాణా శాఖ కార్యాలయంలో చంద్రన్న విజ్ఞప్తి చేశారు. అప్పుడు అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కార్యాలయంలో వినియోగిస్తున్నామంటూ అధికారులు ఇచ్చిన రెండు వాహనాల్లో ఒకటి కారు కాదని ఇదొక ద్విచక్రవాహనం నంబర్ అని రవాణా శాఖ కార్యాలయం నుంచి లిఖిత పూర్వకంగా సమాధానం వచ్చింది.

### నెలకు రూ. 25 వేలు చొప్పున ఏడేళ్ల పాటు

ఇలా లేని కారును ఉన్నట్లుగా సృష్టించి నెలకు రూ. 25 వేలు చొప్పున ఏడేళ్ల పాటు బిల్లులు తీసుకుంటున్న విషయం వెలుగులోకి వచ్చింది. లేని కారును ఉందని రికార్డుల్లో నమోదు చేసి అక్రమాలకు పాల్పడ్డారని దేశాయి చంద్రన్న ఆరోపించారు. దీనిపై తాము లోకాయుక్తకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# గిరిజన బాలికపై గ్యాంగ్ రేప్

- ఆటో డ్రైవర్ల ఘాతుకం

**టి మీడియా, ఆగస్టు 24,చర్ల :**



భద్రాచలం ఏజెన్సీలో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచార ఘటన కలకలం రేపింది. బాలికను ఆటోలో తీసుకెళ్లి డ్రైవర్లు అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. శనివారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలిని ఛత్తీస్?గఢ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసీ బాలికగా గుర్తించారు. బంధువుల ఇంటికి వెళ్లేందుకు శనివారం ఆమె చర్ల మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడి నుంచి వాజేడు వెళ్లేందుకు ఆటో ఎక్కింది. ఈ క్రమంలో ఆటోలోని ఇతర డ్రైవర్లు ఆమెకు కూల్?డ్రింక్?లో మత్తు మందు కలిపి ఇచ్చి సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు బాధితురాలిని సంరక్షణ కేంద్రానికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు. ఆమె శరీరంపై పంటి గాట్లు, గాయాలు ఉన్నట్లు గుర్తించి పోలీసులు అత్యాచారం కేసును నమోదు చేసినట్లు తెలుస్తోంది. చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ స్టేషన్ల పరిధిలోని పోలీసు బృందాలను ఎస్పీ రోహిత్? రాజు రంగంలోకి దించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# పక్కా ప్లాన్‌తోనే హత్య

- వెల్లడించిన డీసీపీ పద్మజ

**టి మీడియా, ఆగస్టు 24, హైదరాబాద్ బ్యూరో :**

మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పథకం ప్రకారమే అత్యంత కిరాతకంగా హత్య చేశాడని డీసీపీ పద్మజ వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని మాయం చేసేందుకు ముక్కలు ముక్కలుగా కోసి మూసీలో పడేశాడని తెలిపారు. మొత్తం బాడీని మాయం చేయాలని అనుకున్నప్పటికీ.. అంతలోనే భయపడటంతో పోలీసులకు దొరికిపోయాడని వివరించారు. మేడిపల్లి హత్య కేసు వివరాలను డీసీపీ పద్మజ వివరించారు. మహేందర్ రెడ్డి, స్వాతి ఇద్దరూ కులాంతర వివాహం చేసుకున్నారని తెలిపారు. పెళ్లయినప్పటి నుంచి దంపతుల మధ్య గొడవలు ఉండేవని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకే గొడవ పడేవాళ్లని.. ఈ నెల 22న కూడా ఇలాగే గొడవపడ్డారని చెప్పారు. ‘ గతంలో స్వాతికి అబార్షన్ చేయించాడని ఆమె తెలిపారు. ఇప్పుడు మళ్లీ గర్భవతి కావడంతో మెడికల్ చెకప్‌లకు తీసుకెళ్లమని స్వాతి అడిగింది. ఈ క్రమంలోనే మొదలైన గొడవ పెద్దగా మారడంతో ఆమెను చంపేయాలని నిర్ణయించుకున్నాడు. ఇంట్లో ఉన్న భార్యను గొంతు నులిమి చంపాడు. ‘ అని డీసీపీ తెలిపారు. స్వాతి మృతదేహాన్ని మాయం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేశాడని పేర్కొన్నారు. బాడీని ఒక్కసారిగా తరలించడం వీలుకాక ముక్కలుగా చేశాడని తెలిపారు. ముందుగానే బోడుప్పల్‌లో కొన్న హాక్సా బ్లేడ్‌తో మృతదేహాన్ని ముక్కలుగా



కోశాడని చెప్పారు. తల, కాళ్లు, చేతులు కవర్లలో పెట్టి విడతల వారీగా బయటపడేశాడని తెలిపారు. మొత్తం బాడీ మాయం చేయాలని మహేందర్ రెడ్డి ప్లాన్ చేశాడు.. కానీ అంతలోనే భయపడ్డాడని చెప్పారు. మూడుసార్లు మూసీకి వెళ్లి వచ్చిన తర్వాత మహేందర్ రెడ్డి తన చెల్లికి కాల్ చేశాడని.. తన భార్య కనిపించడం లేదని ఆమెకు చెప్పాడని అన్నారు. మహేందర్ రెడ్డి ఫోన్ చేసిన వెంటనే అతడి బావ ఇంటికి వచ్చాడని చెప్పారు. మహేందర్ రెడ్డి బావకు అనుమానం వచ్చిందని తెలిపారు. అతని సూచన మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చి, ఏం తెలియనట్టు నటిద్దామని మహేందర్ రెడ్డి ట్రై చేశాడని పేర్కొన్నారు. కానీ మా ఇన్‌స్పెక్టర్ ఏదో జరిగి ఉంటుందని అనుమానించాడని తెలిపారు. అందుకే మహేందర్ రెడ్డిని వెంటపెట్టుకుని ఇంటికి వెళ్లాడని చెప్పారు. ఇంట్లో తల, కాళ్లు, చేతులు లేని మృతదేహం గుర్తించామని తెలిపారు. మొండానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మిగిలిన శరీర భాగాల కోసం మూసీలో గాలిస్తున్నామని తెలిపారు. కీలక ఆధారాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని పేర్కొన్నారు.

## ధైర్యపడొద్దు వచ్చేవి మంచి రోజులు

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు24,కొల్లాపూర్ :**

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పల కాపాడుకుంటానని.. కార్యకర్తల ప్రతీ కష్టంలో తాను తోడుగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కోడేరు మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అండగా నిలిచారు. ఆదివారం స్వయంగా మాజీ ఎమ్మెల్యే రాజాపూర్ గ్రామానికి వెళ్లి బాధితురాలు రాణిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాణి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తక్షణ సహాయంగా రూ. 50 వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. కోడేరు మండలం మైలారం గ్రామానికి చెందిన



చిన్నరాముడు అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం రాజాపూర్ గ్రామంలో సాయి రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన గొల్ల గణం మలేష్ అనారోగ్యం కారణంగా మృతి చెందగా..వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిరపకాయల కురువమ్మ అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## భార్యపై అనుమానంతో కత్తితో దాడి

**టి మీడియా, ఆగస్టు 24,మధిర:**



భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసిన సంఘటన మధిర మండలంలోని మాటూరులో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందినచిల్ల సూర్యనారాయణ, సాయి నాగలక్ష్మి భార్యాభర్తలు. ఇంట్లో ఇద్దరూ ఘర్షణపడి బయటకు వచ్చారు. చికెన్ షాప్‌లో ఉపయోగించే కత్తితో భార్య మెడపై దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. రోడ్డుపై అపస్మారస్థితిలో పడి ఉన్న సాయి నాగలక్ష్మిని స్థానికులు దవాఖానకు తరలించారు.కాగా, నాగలక్ష్మి అక్రమ సంబంధం పెట్టుకున్నదని సూర్యనారాయణ అనుమానిస్తున్నాడు. ఏడాది క్రితం కూడా అనుమానంతో ఆమె తలపై రోకలిబండతో దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను వివరాలని తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్..

- జూనియర్‌ని చితకబాదిన సీనియర్స్

**టి మీడియా, ఆగస్టు 24,నిజామాబాద్ :**



నిజామాబాద్ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జూనియర్‌ని ర్యాగింగ్ చేసి సీనియర్స్ దారుణంగా కొట్టారు. వివరాల్లోకి వెళ్తే..రాహుల్ రెడ్డి అనే మెడికల్ విద్యార్థిపై సీనియర్స్ దాడికి పాల్పడ్డారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం నుంచే రాహుల్ రెడ్డిపై ర్యాగింగ్ చేసిన అతడు భరిస్తూదీనిపై మాట్లాడడానికి వెళ్తే ఒక రూంలోకి పిలిచి 10 మంది సీనియర్లు రాహుల్ రెడ్డిపై దాడి చేశారు. జాండిస్ వచ్చిందని రిపోర్టులు చూపించినా వదలకుండా ర్యాగింగ్ చేసినట్లు రాహుల్ రెడ్డి తెలిపారు. దాడికి పాల్పడ్డ సీనియర్ హౌస్ సర్జన్స్ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని జూనియర్ మెడికోలు డిమాండ్ చేశారు.

## మౌలిక సదుపాయాలు ఏర్పాటు లక్ష్యం

- బొంగునూరి కిషోర్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 24, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిపూజా కాలనీ, ఇందిరా నగర్ కాలనీ (60, 120 గజాల విభాగాలు) వాసులను కలిసి వారి పలు సమస్యలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి తెలుసుకున్నారు.కాలనీలో ఉన్న డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం, విద్యుత్ పనుల సమస్యలుపై సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సాయిపూజ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు చిన్నబాబు మృతి

- నివాళులు అర్పించిననేతలు

**టీ మీడియా ఆగస్టు24 కామేపల్లి :**



మండలంలోని కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు శివరాత్రి చిన్నబాబు (24) శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. గ్రామంలో అంతిమయాత్ర భారీగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్, దమ్మాలపాటి సత్యనారాయణ, మద్దినేని రమేష్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు డి హనుమంతరావు గ్రామ శాఖ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, చల్లా మల్లయ్య, బండి ఉపేందర్, బత్తుల వీరబాబు దేరంగుల తిరపయ్య, తురక బిక్షం, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి లారీ బోల్తా, డ్రైవర్ మృతి

**టీ మీడియా, ఆగస్టు24,జోగులాంబ గద్వాల :**

లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామ సమీపంలో భారీ లోడుతో వెళ్లే లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గుల్బర్గాకు చెందిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అమ్మ మెచ్చిన నెచ్చెలి

### డిగ్రీ పాఠాల్లో 'బొగ్గుల పొయ్యి

**టీ మీడియా,ఆగస్టు24,సత్యసాయి :**

కవిత్వం అంటే ఇష్టం లేని వారంటూ ఎవరూ ఉండరు. సినీ మాటల రచయితలు పరుచూరి గోపాలకృష్ణ దగ్గర మొదలుకుని మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వరకూ వారి వారి మాటల్లోని గారడీని కవితల రూపంలో ప్రేక్షకలోకానికి అందించారు. కానీ వాటికి పూర్తి భిన్నంగా శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన అధ్యాపకురాలు అమ్మ మీద రాసిన కవిత “బొగ్గుల పొయ్యి”. ఇందులో విశేషం ఏముంది అనుకుంటున్నారా? ఆమె రాసిన కవిత ప్రస్తుతం డిగ్రీలో పాఠ్యాంశంగా ఎంపికైంది. దీన్ని 2025-26 విద్యా సంవత్సరం నుంచి బీఏ, బీకాం, బీఎస్సీ ఫస్ట్ ఇయర్ జనరల్ తెలుగు సిలబస్‌లో చేర్చి ప్రచురించారు.

**కవిత పాఠమైంది**

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎన్ఎస్పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ ఎం. ప్రగతి ప్రిన్సిపల్, ర సా య న శా స్త్ర అధ్యాపకురాలుగా విధులను ని ర్వ ర్తి స్తు న్నా రు. అనంతపురం జిల్లా పులి ప్రొద్దుటూరుకు చెందిన ప్రగతి కళాశాలలో విద్యనభ్యసించే నాటి నుంచే రచనలపై మక్కువ పెంచుకున్నారు. ఈ ఆసక్తితోనే ఆమె విద్యార్థి దశ నుంచే రచనలను చేయడం ప్రారంభించారు. కాలక్రమేణా ఇప్పటి వరకు ప్రగతి రచించిన దాదాపు 40 కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి.



తల్లి విలువను తెలిపే బొగ్గుల పొయ్యి: అంతే కాకుండా కథావిజయం పేరుతో ‘ఈనాడు’ నిర్వహించిన పోటీల్లో రెండు సార్లు పురస్కారాలను గెలుచుకోవడం విశేషం. కోయిల చెట్టు, కొన్ని చీకట్లు, ఓ వెలుతురు, ‘ప్రతి ఫెయిల్యూర్లో ఓ గెలిచే దారి’, ‘నీలకురంజి సముద్రం’ వంటి ఎన్నో ఆలోచింపజేసే పుస్తకాలను ప్రగతి రచించడం గమనార్హం. డాక్టర్ ప్రగతి రాసిన “బొగ్గుల పొయ్యి” కవిత తల్లి శ్రమను, విలువను, చాకిరీని, ప్రేమను గుర్తించని ప్రస్తుత సమాజపు స్థితిని వివరిస్తూ, చివరకు అమ్మ మరణాన్ని బొగ్గులు బూడిదగా మారడంతో పోలుస్తుంది. ఈ కవితను ఎంతో హృద్యంగా ఆమె అక్షరీకరించారు.కవిత్వమంటే అక్షరం కాదు, అనుభూతి అని ప్రగతి నిరూపించారు. ఆమె చేసిన రచనలన్నీ కూడా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా ఉంటాయి. అంతేకాకుండా నిజ జీవితానికి అతి దగ్గరగా, మనసును హత్తుకునేంత ఉంటాయని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అంతేకాకుండా ప్రగతి రచించిన బొగ్గుల పొయ్యి కవిత అందరినీ ఆకర్షిస్తుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సెమిస్టర్ జనరల్ తెలుగు సిలబస్‌లో ఈ కవితను చేర్చడంపై ప్రగతి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కళాశాలలో ప్రిన్సిపల్?గా, రసాయనశాస్త్ర అధ్యాపకురాలుగా విధులను నిర్వర్తించడం మాకెంతో గర్వకారణంగా భావిస్తున్నామని విద్యార్థులు, బోధనా సిబ్బంది తదితరులు వెల్లడించారు.

## విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి

**టీ మీడియా ,ఆగస్టు 24 , కామేపల్లి:**



మేత కోసం పంట చేల సమీపంలోకి వెళ్లిన రెండు ఆవులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ముచ్చర్ల లో ఆదివారం చోటు చేసుకుంది. రైతులు బత్తుల ఐలయ్య, బాడిశా మల్లయ్యకు చెందిన దుక్కిటావులు మేతకు వెళ్లిన సమయంలో అప్పటికే తెగి పడిపోయి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి చనిపోయాయి. ఒక్కొక్క ఆవు రూపాయల 80000 విలువగలవని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## మారథాన్‌లో పాల్గొన్న అన్నదమ్ములు

**టి మీడియా, ఆగస్టు 24,పినపాక ప్రతినిధి:**




హైదరాబాద్ లో ఆదివారం జరిగిన ఎన్.ఎం.డి.సి మారథన్ పోటీలో అశ్వాపురం మండల పరిధి లోని జగ్గారం గ్రామపంచాయతీ, గోపాలపురం లోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు పాల్గొన్నారు. ఖైరతాబాద్ నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 42.5 కిలోమీటర్ల దూరం మారథాన్ పోటీలో కరణం సురేష్, కరణం అనిల్, కరణం ప్రవీణ్ పూర్తి 42.5 కిలో మీటర్ల దూరం 4 గంటల 48 నిమిషాలలో పూర్తి చేశారు. ఈ ముగ్గురు అన్నదమ్ములలో సురేష్ పోలీస్ కానిస్టేబుల్, ప్రవీణ్ సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్, అనిల్ ప్రైవేట్ జాబ్ చేయుచున్నారు. మారథా న్ పోటీలో ఒకే కుటుంబం నుండి ముగ్గురు అన్నదమ్ములు పాల్గొనడం పట్ల వారి కుటుంబ సభ్యులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, ఆగస్టు24,మేడ్చల్:**

సూరారం డివిజన్ 126 టీఎస్ఐఐసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ఐఐసీ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గానికి ముందుగా శుభాకాంక్షలు. జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్లలో గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా టీఎస్ఐఐసీ కాలనీ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం కార్యవర్గానికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నేతి రాజా, ఉపాధ్యక్షులు గోపి యాదవ్, ప్రధాన కార్యదర్శి గిరిధర్, కోశాధికారి కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు చెక్క సురేష్ బాబు, కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ పై ప్రభుత్వాల నిర్లక్ష్యం

- నానో యూరియా పేరుతో గులక యూరియా కు కోత
- రామగుండం ప్యాక్టరీ లో యూరియా ఉత్పత్తి పునరుద్ధరించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**టీ మీడియా,ఆగస్టు24, సింగరేణి (కారేపల్లి):**

సీతారామ ప్రాజెక్టుపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో రైతు సదస్సు జరిగింది. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగుకు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం లో 20 ఏండ్ల నుండి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 2000 సంవత్సరం నుంచి వరసగా మూడు సీజన్లలో వచ్చిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగర్ ఆయకట్టు బీడు గా మారిందన్నారు. దీనికి గోదావరి జలాలు తరలింపు మాత్రమే పరిష్కారమని 2003 లో ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. రాష్ట్రం లో 2004 లో అధికారం లోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2005 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయుడం లేదన్నారు. 2016 సంవత్సరంలో కేసిఆర్ ప్రభుత్వం రిడిజ్కెన్ పేరు తో మార్పు చేసి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ జూలూరుపాడు మండలం చివరి వరకు పూర్తి చేసిందని తెలిపారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయింపులు లేకపోవడం తో పనులు కొనసాగడం లేదన్నారు. గోదావరి జలాలు పాలేరు కు అనుసంధానం చేయడం తోపాటు కామేపల్లి, కారేపల్లి మండలాల పరిధిలో సాగు భూములు కు నీరు అందించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలని లేకుంటే రైతు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నానో యూరియా ప్రోత్సహించాలని పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యూరియా సరఫరాలో కోత విధించిందన్నారు. మిర్చి ఇతర పంటల సాగు తగ్గి పత్తి సాగు పెరగడంతో యూరియా వాడకం పెరిగిందన్నారు. యూరియా కొరతను దృష్టిలో ఉంచుకోని రామగుండం ప్యాక్టరీలో యూరియా ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా మంత్రులు యూరియా సమస్యలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సహేతుకం కాదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు సీతారామయ్య,మాజీ సర్పంచ్ రాంబాయిమ్మ, ధనమ్మ, వెంకన్న, శ్రీనివాసరావు, రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో కారు బీభత్సం

**టీ మీడియా,ఆగస్టు24,హైదరాబాద్:**



హైదరాబాద్ బంజారాహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పడడంతో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లింది. దీంతో పార్కు గోడ ధ్వంసమైంది. కారులో ఉన్న ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హానీ జరుగలేదని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

